

TG/TEL/25/A3731

నిజం
దృష్టి తెలుగు న్యూస్

హైదరాబాద్ | ఎడిటర్: వరుదు సుజాత | సంపుటి:-1 | సంచిక:-327 | పేజీలు:-4 | గురువారం 19-11-2026

Hydrabab | Editer name : varudu sujatha | volume:01, | issue:327 | pages:04 | Thuresday - 19-11-2026



రిపోర్టర్లు కావలెను

నిజం దృష్టి తెలుగు న్యూస్

దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సెల్: 9247842354

ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం!

- విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో సముచిత అవకాశాలు కల్పిస్తున్నాం: సీఎం రేవంత్ రెడ్డి
- వందేళ్ల చరిత్రలో తొలిసారిగా ఉస్మానియా వీసీగా దళితుడికి అవకాశం
- ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఎస్సీ, ఎస్టీలకు పెద్దపీట
- సీఎంఆర్ఎఫ్, ఆరోగ్యశ్రీ నిధుల్లో 50 శాతానికి పైగా వారి కోసమే ఖర్చు
- దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు..
- ప్రభుత్వ నిర్ణయాలను అభినందించిన పార్లమెంటరీ కమిటీ





ఎంసీఆర్ హెచ్ఆర్డీలో ముఖ్యమంత్రి తో షెడ్యూల్డు కులాలు, తెగల సంక్షేమంపై ఏర్పాటైన పార్లమెంటరీ కమిటీ భేటీ అయింది. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పార్లమెంటరీ కమిటీ చైర్మన్ డాక్టర్ ఫగ్గన్ సింగ్ కులస్తే గారితో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, తీసుకున్న నిర్ణయాలను ముఖ్యమంత్రి వివరించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు విద్య, ఉపాధి, ఆర్థిక, రాజకీయ రంగాల్లో

2లో

రేవంత్ పాలనతోనే తెలంగాణకు

అధిక నష్టం: కేటీఆర్



- సాగర్ ప్రాజెక్టు నుంచి ఏపీ 90 టీఎంసీల నీటి మళ్లింపునకు యత్నిస్తోందని ఆరోపణ
- జల్ జీవన్ మిషన్ పేరుతో నీటి వినియోగానికి కేంద్రం సహకరిస్తోందని విమర్శ

తెలంగాణ సాగునీటి, తాగునీటి ప్రయోజనాలను దెబ్బతీసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని బీఆర్ఎస్

గొడ్డలితో రూ.500 కోట్ల అమెరికా సైనిక విమానాన్ని ధ్వంసం చేసిన వ్యక్తి

- సి-130 సైనిక విమానాన్ని గొడ్డలితో ధ్వంసం చేసిన డైతీ ఓ కోరైన్
- ఏప్రిల్ 11న భద్రతా వలయాన్ని దాటి విమానంలోకి చొరబడ్డ దుండగుడు
- ఎలక్ట్రికల్ వైర్లు, కాక్‌పిట్ పరికరాలను పగలగొట్టి ఇంధన ట్యాంకుల్లో ఇనుప గుండ్లు
- విమానం శాశ్వతంగా పనికిరాకుండా పోయిందన్న యూఎస్ దర్యాప్తు సంస్థలు
- నిందితుడిని అరెస్ట్ చేసిన ఐర్లాండ్ పోలీసులు



ఐర్లాండ్‌లోని షానన్ విమానాశ్రయంలో పార్క్ చేసిన అమెరికా సైనిక విమానంలోకి ఓ వ్యక్తి గొడ్డలితో చొరబడి తీవ్ర విధ్వంసం సృష్టించాడు. సుమారు 60 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.500 కోట్లు) విలువైన యూఎస్ ఎయిర్ నేషనల్ గార్డ్ సి-130 హెర్క్యులస్ రవాణా విమానాన్ని - మిగతా 2 లో

మైక్రోసాఫ్ట్, బ్యాంకులు, విమానాల సేవలు ఒకేసారి ఆగిపోవడంపై అనుమానాలు

- అమెరికాలో విమానయానం, బ్యాంకింగ్, మైక్రోసాఫ్ట్ సర్వీసుల్లో తలెత్తిన సాంకేతిక సమస్యలు
- వీటి మధ్య ఎలాంటి సంబంధం లేదన్న విదేశాంగ మంత్రి మార్కో రూబియో
- వీటి వెనుక సైబర్ దాడులు లేవని తేల్చి చెప్పిన మంత్రి
- టెలికాం నెట్‌వర్క్‌లో డేటా రద్దీ పెరగడమే విమానాల నిలిపివేతకు కారణమన్న ఎఫ్ఏఏ
- కృత్రిమ మేధ (ఏఐ) పాత్రపై ఊహాగానాలు చేయవద్దని విజ్ఞప్తి



అమెరికాలో ఇటీవలి కాలంలో మైక్రోసాఫ్ట్ సేవలు, విమాన రాకపోకలు, బ్యాంకింగ్ రంగాన్ని కుదిపేసిన సాంకేతిక అంతరాయాల మధ్య ఎలాంటి సంబంధం లేదని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో స్పష్టం చేశారు. - మిగతా 2 లో

సిద్దిపేట సభకు

25 నియోజకవర్గాల నుంచి జనసమీకరణ!

- రేవంత్ రెడ్డి సభకు ఆర్టీసీ బస్సుల్లో ప్రజల తరలింపు
- పలు జిల్లాల నుంచి కాంగ్రెస్ శ్రేణుల సమీకరణ
- భారీ పోలీస్ బందోబస్తు.. పట్టణమంతా ట్రాఫిక్ ఆంక్షలు
- కిలోమీటర్ల మేర వాహనాల దారి మళ్లింపు
- సభ ఏర్పాట్లతో సామాన్య ప్రజలకు ఇబ్బందులు తప్పవంటూ విమర్శలు

భారీ పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్ డైవర్షన్లతో సామాన్య ప్రజలను



2లో

ఇబ్బంది పెట్టే విధంగా సభ ఏర్పాట్లు రేపు సిద్దిపేటలో రేవంత్ రెడ్డి నిర్వహించే సభ కోసం 25 నియోజకవర్గాల నుంచి ఆర్టీసీ బస్సుల్లో ప్రజలను తరలిస్తున్న కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్, మెదక్, నర్సాపూర్, పటాన్‌చెరు, ఆందోల్, జహీరాబాద్, సంగారెడ్డి, నారాయణఖేడ్, సిరిసిల్ల, వేములవాడ, మానకొండూర్, కరీంనగర్, హుజురాబాద్, కోరుట్ల, జగిత్యాల, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట, ఆలేరు, భువనగిరి, జనగామ, మేడ్చల్, మల్కాజ్‌గిరి మరియు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రజలను తరలింపు అదేవిధంగా సిద్దిపేట పట్టణం చుట్టూ భారీ ట్రాఫిక్ డైవర్షన్లు ఏర్పాటు చేసి సామాన్య ప్రజల వాహనాలను కిలోమీటర్ల మేర మళ్లించనున్న అధికారులు భారీ పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్ డైవర్షన్, ఆర్టీసీ బస్సుల తరలింపుతో సామాన్య ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని విమర్శలు - మిగతా 2 లో

నిధులు ఇవ్వకుంటే కురుక్షేత్రమే..

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హెచ్చరిక!



2లో

- కాంగ్రెస్ ప్రభుత్వంలో నిధుల పంపకాలపై రాజగోపాల్ రెడ్డి తీవ్ర అసంతృప్తి
- కొడంగల్, మధిర, హుజూర్‌నగర్‌లకే పెద్దపీట వేస్తున్నారని విమర్శ
- కొడంగల్‌కు రూ. 10 వేల కోట్లు కేటాయించారన్న మునుగోడు ఎమ్మెల్యే
- ఫ్లోరైడ్ పీడిత మునుగోడుకు రూ.500 కోట్లు కూడా ఇవ్వకపోవడం అన్యాయమని ధ్వజం
- సీఎం వాడే భాష సరికాదంటూ మండిపాటు

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సొంత పార్టీ సర్కారుపైనే తీవ్ర అసంతృప్తి స్వరం వినిపిస్తూ - మిగతా 2 లో

కశ్మీర్‌లో భద్రతా దళాల భారీ విజయం

మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ లతీఫ్ భట్ హతం



2 లో..

- కుల్గాం ఎన్‌కౌంటర్‌లో లష్కరే తొయిబా 'కేటగిరీ-ఎ' ఉగ్రవాది లతీఫ్ భట్ హతం
- మసీదులో నక్కిన అతడు లొంగిపోవడానికి నిరాకరించి కాల్పులు జరపిన వైనం
- కశ్మీర్ లోయలో మిగిలిన ఏకైక స్థానిక ఉగ్రవాది లతీఫ్ భట్
- లష్కర్‌లో చేరిన సరిగ్గా ఏడాదికి లతీఫ్ అంతం
- సీఆర్‌పీఎఫ్ పోస్టుపై దాడి, పోలీస్ అధికారి, ఇద్దరు వలస కార్మికుల హత్యల్లో ఇతడికి ప్రమేయం - మిగతా 2 లో

అమెరికాలో రాహుల్ గాంధీ చేసిన

వ్యాఖ్యలపై కేంద్ర మంత్రుల ఆగ్రహం



వివరాలు 2లో..

- అమెరికా పర్యటనలో భారత ప్రజాస్వామ్యం, ఆర్థిక పరిస్థితిపై మాట్లాడిన రాహుల్ గాంధీ
- దేశ ప్రతిష్ఠను దిగజార్చేలా మాట్లాడుతున్నారని మండిపడ్డ కేంద్ర మంత్రులు
- రాహుల్ పర్యటనల వెనుక ఉన్న స్పాన్సర్లు ఎవరో చెప్పాలని డిమాండ్

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అమెరికా పర్యటన సందర్భంగా చేసిన వ్యాఖ్యలు భారత

ఈసారి కూడా అదే సమన్వయం ఉండాలి

- 23 పట్టణ స్థానిక సంస్థలు, పంచాయతీ ఎన్నికలపై చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని పార్టీ శ్రేణులకు పిలుపు
- గ్రామస్థాయి నుంచి పూర్తి సమన్వయంతో పనిచేయాలని సూచన
- ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఉద్ఘాటన
- 2029 ఎన్నికల లక్ష్యానికి అనుగుణంగా ప్రణాళికలు ఉండాలన్న సీఎం



రాష్ట్రంలో జరగనున్న 23 పట్టణ స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి ముఖ్య నేతలు, గ్రామస్థాయి కార్యకర్తలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల సన్నద్ధత, క్షేత్రస్థాయి వ్యూహాలపై ఆయన దిశానిర్దేశం చేశారు. స్థానిక ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థుల విజయం కోసం ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రస్థాయిలో కూటమి పార్టీల మధ్య ఉన్న సఖ్యత, సమన్వయం క్షేత్రస్థాయిలోనూ కనిపించాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

మొదటిపేజీ తరువాయి

ప్రజల సొమ్ముతో ఢిల్లీ నేతల జల్సా!

మొదటిపేజీ తరువాయి - చేశారన్న ఆరోపణలు ఇంకా ప్రజల మదిలో మరువలేదు.

తెలంగాణకు వచ్చిన పెట్టుబడి ఎంత? వచ్చిన ఉద్యోగాలు ఎన్ని? ప్రభుత్వం ఇప్పటివరకు లెక్క చెప్పలేదు. కానీ ఖర్చు మాత్రం కోట్లలోనే.

ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటక, కేరళ, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలే ఈ సమ్మిట్‌కు ఆసక్తి చూపించలేదు. సొంత పార్టీ రాష్ట్రాలే దూరంగా ఉన్న సమ్మిట్‌ను తెలంగాణ ప్రజల డబ్బుతో ఎందుకు నిర్వహిస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రాహుల్ గాంధీ మెప్పు కోసమే రేవంత్ రెడ్డి మళ్లీ భారత్ సమ్మిట్ నిర్వహణకు అత్యుత్సాహం చూపుతున్నారన్న విమర్శలు రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి.

ఎల్‌నినోతో ప్రజలు గాలికి.. మంత్రులు జల్సాలో!

ఒకవైపు ఎల్‌నినో పరిస్థితులతో రైతులు, ప్రజలు అల్లాడుతున్నారు. పంటలు ఎండిపోతున్నాయని, తాగునీటి ఇబ్బందులు వస్తున్నాయని గ్రామాల్లో ఆందోళన నెలకొంది. అలాంటి సమయంలో ప్రజలను గాలికి వదిలేసి మంత్రులు భారత్ సమ్మిట్ ఏర్పాట్లలో మునిగిపోవడం దారుణమని విపక్షాలు మండిపడుతున్నాయి. ఇదే భారత్ సమ్మిట్ ద్వారా గ్లోబల్ సమ్మిట్ ప్రచారం చేస్తామంటూ గారడీ చేస్తున్నారని, నిజానికి ఇది తెలంగాణ అభివృద్ధి కోసం కాదు.. ఢిల్లీ పెద్దల మెప్పు కోసమేనని ఆరోపిస్తున్నారు.

ప్రజలు అడుగుతున్న ప్రశ్న:

ఈ రూ.50 కోట్లు ప్రజల కోసమా? లేక ఢిల్లీ నేతల రాజభోగాల కోసమా?

ఈ డబ్బుతో ఎన్ని గ్రామాల్లో తాగునీరు ఇవ్వొచ్చు? ఎంతమంది రైతులకు చేయూత ఇవ్వొచ్చు? ఎన్ని పాఠశాలలు బాగుచేయొచ్చు? ప్రభుత్వం సమాధానం చెప్పాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

దీపావళికి టపాసులు కాలిస్తే తప్పేంటి?

మొదటిపేజీ తరువాయి - ఒక్క రోజు పండుగను ఆనందంగా జరుపుకొంటే కాలుష్యం పేరుతో అభ్యంతరాలు వ్యక్తం చేయడం ఏంటని ప్రశ్నించారు. కాలుష్యం గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అది కొంతకాలానికి తగ్గిపోతుందని వ్యాఖ్యానించారు. ధనత్రయోదశి, దీపావళి సందర్భంగా ప్రజలు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చడం సంతోషంగా ఉందని యోగి అన్నారు. అయోధ్యలో తాను కూడా దీపావళి వేడుకల్లో పాల్గొని బాణసంచా కాల్చినట్లు గుర్తుచేశారు. తమ ప్రభుత్వం పండుగలపై ఆంక్షలు విధించడాన్ని ప్రోత్సహించలేదని, ప్రజలు స్వేచ్ఛగా వేడుకలు జరుపుకోవాలని కోరుకుంటోందని చెప్పారు. వ్యవస్థ మొత్తాన్ని అవినీతి పనులతో కలుషితం చేసేవారిని ఎవరూ ప్రశ్నించరని, ప్రజలు ఒక్కరోజు టపాసులు కాల్చి సంబరాలు చేసుకుంటే మాత్రం వెంటనే కాలుష్యం అంశాన్ని తెరపైకి తెస్తున్నారని విమర్శించారు. ఇతరులు పండుగలు జరుపుకొంటూ ఆనందంగా ఉన్నప్పుడే కొందరికి కాలుష్యం గుర్తుకొస్తోందని వ్యాఖ్యానించారు. దీపావళికి ముందు దేశంలోని పలు నగరాల్లో గాలి నాణ్యత క్షీణించింది. ముఖ్యంగా ఢిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతాల్లో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. నవంబర్ 9న ఢిల్లీలో గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) 371గా నమోదైంది. 2021 తర్వాత ఇదే అత్యంత అధ్వాన స్థాయి. పలు పర్యవేక్షణ కేంద్రాల్లో ఏక్యూఐ 400 దాటడంతో గాలి నాణ్యత తీవ్ర కేటగిరీలోకి వెళ్లింది. ప్రస్తుతం పరిస్థితి కొంత మెరుగుపడి 'పూర్' స్థాయికి చేరింది.

కశ్మీర్‌లో భద్రతా దళాల భారీ విజయం.. మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ లతీఫ్ భట్ హతం

మొదటిపేజీ తరువాయి - జమ్మూకశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో భద్రతా దళాలు జరిపిన భారీ ఎన్‌కౌంటర్‌లో లష్కరే తొయిబా మోస్ట్ వాంటెడ్ 'కేటగిరీ-ఎ' ఉగ్రవాది లతీఫ్ భట్ (23) హతమయ్యాడు. స్థానిక మసీదులో నక్కి ఉన్న అతడిని ప్రాణాలతో పట్టుకునేందుకు వీడియో కాల్ ద్వారా లొంగిపోవాలని బలగాలు అవకాశం ఇచ్చినా నిరాకరించాడు. బలగాలపైకి కాల్పులు జరపడంతో భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులు జరిపి అతడిని అక్కడికక్కడే మట్టుబెట్టారు. ఈ ఆపరేషన్‌లో మసీదుకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా బలగాలు అత్యంత సంయమనం పాటించాయి. కశ్మీర్ లోయలో మిగిలి ఉన్న ఏకైక క్రియాశీల స్థానిక ఉగ్రవాది అతడేనని భద్రతా వర్గాలు తెలిపాయి. సరిగ్గా లష్కరే తొయిబాలో చేరిన ఏడాదికే లతీఫ్ భట్ అంతం కావడం గమనార్హం. 2025 నవంబర్ 18న ఉగ్రవాద బాట పట్టిన అతడు.. సరిగ్గా ఏడాది తర్వాత బలగాల చేతిలో హతమయ్యాడు. దక్షిణ కశ్మీర్‌లో లష్కర్ స్థానిక కమాండర్‌గా ఉంటూ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' (టీఆర్ఎఫ్), కశ్మీర్ రివల్యూషనరీ ఆర్మీ (కేఆర్ఏ) సంస్థలతో సంబంధాలు కొనసాగించాడు. ఉగ్రవాదంలోకి రాకముందు అతడు వడ్రంగిగా పనిచేశాడు. భాన్‌లో 8వ తరగతి, అమ్ముజీలో 12వ తరగతి చదివి.. కుల్గాం ప్రభుత్వ కళాశాలలో డిగ్రీలో చేరి మధ్యలోనే మానేశాడు. దక్షిణ కశ్మీర్‌లో పలు దాడులకు ఇతడే ప్రధాన సూత్రధారి. జులై 22న అనంత్‌నాగ్‌లో ఓ పోలీస్ అధికారి హత్య, ఆగస్టు 1న కుల్గాంలో ఇద్దరు వలస కార్మికుల హత్యల్లో ఇతడి ప్రమేయం ఉంది. నవంబర్ 11న కుల్గాంలో సీఆర్‌పీఎఫ్ చెక్‌పోస్టుపై దాడి చేసి ముగ్గురు జవాన్లను గాయపరిచాడు. ఈ దాడికి ముందు రెక్కీ నిర్వహించిన దృశ్యాలు సీసీటీవీల్లో నమోదయ్యాయి. గత ఐదారు నెలలుగా ఇతడికి ఆశ్రయం, లాజిస్టిక్స్ సమకూర్చిన స్థానిక సహచరుడు ఉమర్ నిసార్ దార్‌ను నవంబర్ 16న జరిగిన ఎన్‌కౌంటర్‌లో సైన్యం హతమార్చింది. అప్పుడు లతీఫ్ తప్పించుకున్నాడు. చివరకు పక్కా సమాచారంతో చేపట్టిన ఆపరేషన్‌లో అతడిని భద్రతా దళాలు అంతమొందించాయి. పాకిస్థాన్‌లోని ఇతడి హ్యాండ్లర్లు, ఆయుధాలు సమకూర్చిన నెట్‌వర్క్‌పై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

రేవంత్ పాలనతోనే తెలంగాణకు అధిక నష్టం: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి - వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ... నాగార్జున సాగర్ ప్రాజెక్టు నుంచి దాదాపు 90 టీఎంసీల కృష్ణా నది నీటిని మళ్లించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, ఈ ప్రక్రియకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరోక్ష సహకారం ఉంటోందని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రధానమంత్రి మోదీ, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీరు వల్ల తెలంగాణ ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలుగుతోందని ఆయన విమర్శించారు. జల్ జీవన్ మిషన్ పేరుతో ఏపీ చేపడుతున్న నీటి వినియోగానికి కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇస్తోందని మండిపడ్డారు. గతంలో ఆంధ్ర పాలకుల కంటే రేవంత్ రెడ్డి పాలనలోనే రాష్ట్రానికి ఎక్కువ నష్టం జరుగుతోందని అన్నారు. సాగర్ ప్రాజెక్టు వద్ద గత ఏడాది కాలంగా జరుగుతున్న పనులపై తెలంగాణ ప్రభుత్వానికి సమాచారం లేదా? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఏపీ నీటి మళ్లింపు యత్నాలను అడ్డుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకుందో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు (కేఆర్ఎంబీ) అధికారికంగా ఏమైనా ఫిర్యాదు చేశారా? అని నిలదీశారు. అలాగే రాష్ట్ర తాగునీటి అవసరాల నిమిత్తం మిగిలిన 40 టీఎంసీల కేటాయింపులను కోరుతూ ప్రభుత్వం వెంటనే కేఆర్ఎంబీకి లేఖ రాయాలని అన్నారు.

ఈసారి కూడా అదే సమన్వయం ఉండాలి



మొదటిపేజీ తరువాయి - గ్రామస్థాయిలోనే బలమైన నాయకత్వం రూపుదిద్దుకోవాలని, స్థానిక సమస్యలకు అక్కడే పరిష్కారం లభించే వాతావరణం రావాలని ఆయన ఆకాంక్షించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలు మంచి, చెడులను బేరీజు వేసుకుని తీర్పు ఇచ్చారని గుర్తుచేసిన ఆయన, ప్రభుత్వం చేపడుతున్న మంచి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడానికి ఈ పంచాయతీ ఎన్నికలను వేదికగా చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ప్రాధాన్యతలను వివరిస్తూ.. సూపర్ సిక్స్ హామీల అమలుతో పాటు పీ4 కార్యక్రమం ద్వారా పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి ఇంటి అవసరాలను, గ్రామాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. మౌలిక సదుపాయాల కల్పన, భారీ పెట్టుబడుల ద్వారా పారిశ్రామికాభివృద్ధి, ఉద్యోగ--ఉపాధి అవకాశాలు, రోడ్ల నిర్మాణం, సాగునీటి ప్రాజెక్టుల పూర్తి వంటి అంశాల్లో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. ఇదే సమయంలో ప్రత్యర్థి పార్టీ విధానాలపై సీఎం చంద్రబాబు విమర్శలు గుప్పించారు. ప్రత్యర్థి పార్టీ అనుసరిస్తున్న రాజకీయ ఎత్తుగడలు, వివాదాస్పద వైఖరిని ప్రజలకు వివరించి అప్రమత్తం చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఎన్నికల్లో ప్రతి ఓటూ ఎంతో కీలకమని, కూటమి కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలవాలని చెప్పారు. భవిష్యత్తులో రాబోయే 2029 సార్వత్రిక ఎన్నికలను కూడా దృష్టిలో ఉంచుకుని, మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు ఒకే తాటిపై నడవాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

తెలంగాణ నుంచి కూడా కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి

మొదటిపేజీ తరువాయి - రాష్ట్రాన్ని ఏటీఎంగా మార్చుకుని 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూలు చేస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆరోపించారు. రేవంత్ రెడ్డి ద్వారా రాహుల్ గాంధీకి ఈ ట్యాక్స్ వెళుతోందని వ్యాఖ్యానించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అనేక రాష్ట్రాల్లో అధికారం కోల్పోయిందని, ఆ పార్టీ వెంటిలేటర్‌పై ఉందని విమర్శించారు. రాహుల్ గాంధీ కాంగ్రెస్‌ను కాపాడలేరని అన్నారు. తెలంగాణ నుంచి కూడా కాంగ్రెస్‌ను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో సోమవారం నిర్వహించిన బీజేపీ మహా పాదయాత్ర ముగింపు సభలో అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు. 'లోకతంత్ర బచావో – అరాచకత హటావో' నినాదంతో తెలంగాణ బీజేపీ ఈ పాదయాత్రను నిర్వహించింది. బషీర్‌బాగ్‌లోని నిజాం కాలేజీ ఎదురుగా ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం నుంచి ప్రారంభమైన యాత్ర అబిడ్స్ మీదుగా మోజంజాహీ మార్కెట్ వరకు సాగింది. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో అమిత్ షా ప్రసంగించారు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై కాంగ్రెస్, ఇండియా కూటమి చేస్తున్న విమర్శలకు బీజేపీ ఇచ్చిన ప్రతివ్యూహంలో భాగంగా జరిగింది. ఈవీఎంలపై రాహుల్ గాంధీ చేస్తున్న విమర్శలపైనా అమిత్ షా స్పందించారు. ఈవీఎంల వల్లే ఎన్నికల్లో అక్రమాలు జరుగుతున్నాయన్నది కాంగ్రెస్ వాదన అయితే, తెలంగాణలో కాంగ్రెస్ ఎలా గెలిచిందని ప్రశ్నించారు. కేరళం, హిమాచల్‌ప్రదేశ్‌లో ఆ పార్టీ విజయాలు ఎలా సాధ్యమయ్యాయని నిలదీశారు. ప్రధానిగా మోదీ 12 ఏళ్లు పూర్తి చేసుకున్నారని, ఆయన పాలనపై ఎలాంటి అవినీతి ఆరోపణలు లేవని అన్నారు. మోదీ ఇచ్చిన హామీలు అమలయ్యాయని పేర్కొంటూ, తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు మాత్రం అమలుకు నోచుకోవడం లేదని విమర్శించారు. ని అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారం కోల్పోతోందని అమిత్ షా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీని కాపాడటం రాహుల్ గాంధీ వల్ల సాధ్యం కాదన్నారు. తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు సోమవారం మధ్యాహ్నం అమిత్ షా బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు సహా పలువురు పార్టీ నేతలు ఆయనకు స్వాగతం పలికారు. అక్కడి నుంచి చార్మినార్ సమీపంలోని భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. కిషన్‌రెడ్డి, రాంచందర్‌రావుతో పాటు ఎంపీ రఘునందన్‌రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఐటీసీ కాకతీయ హోటల్‌కు చేరుకున్న అమిత్ షా అక్కడ భోజన విరామం తీసుకున్నారు. పార్టీ ముఖ్య నేతలతో పాటు పలువురు ప్రముఖులతోనూ సమావేశమయ్యారు. అనంతరం ప్రారంభమైన పాదయాత్రలో కిషన్‌రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్, రాంచందర్‌రావు, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ పాదయాత్రకు 'లోకతంత్ర బచావో – అరాచకత హటావో' (ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం -- అరాచకవాదాన్ని అంతం చేద్దాం) అనే పేరు పెట్టింది. ఢిల్లీలో నిన్న కాంగ్రెస్, ఇండియా కూటమి నేతలు నిర్వహించిన 'ఓట్ చోరీ' వ్యతిరేక ర్యాలీకి ప్రతిగా, ఎస్ఐఆర్‌పై విపక్షాలు చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని బీజేపీ నేతలు ప్రకటించారు. హైదరాబాద్ పాదయాత్రతో పాటు దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ ప్రణాళిక రూపొందించింది.

మైక్రోసాఫ్ట్, బ్యాంకులు, విమానాల సేవలు ఒకేసారి ఆగిపోవడంపై అనుమానాలు



మొదటిపేజీ తరువాయి - మనీలా పర్యటనలో ఉన్న ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ ఈ కీలక అంశాలను వెల్లడించారు. ఈ వరుస వైఫల్యాల వెనుక సైబర్ దాడులు గానీ, శత్రు మూకల కుట్రలు గానీ ఉన్నట్లు ఎలాంటి ఆధారాలు లభించలేదని వివరించారు. మైక్రోసాఫ్ట్ క్లౌడ్ సేవల అంతరాయానికి, ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్ఏఏ) ఎదుర్కొన్న సమస్యకు ఏమాత్రం సంబంధం లేదని రూబియో పేర్కొన్నారు. అలాగే కొన్నిరోజుల క్రితం బ్యాంకింగ్ వ్యవస్థ స్తంభించడం కూడా వీటికి లింకు లేదని తేల్చిచెప్పారు. వరుస ఘటనలతో ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొన్న మాట వాస్తవమేనని, అయితే వ్యవస్థలపై జరుగుతున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని సూచించారు. కంప్యూటర్ వ్యవస్థల్లో లోపాలను సరిదిద్దే క్రమంలో తాత్కాలికంగా సమస్యలు తలెత్తవచ్చని, కృత్రిమ మేధ (ఏఐ) పాత్రపై ఊహాగానాలు చేయవద్దని కంపెనీలనే నేరుగా వివరాలు అడగాలని హితవు పలికారు. గత శుక్రవారం దేశవ్యాప్తంగా విమానాల రాకపోకలు నిలిచిపోవడంపై దర్యాప్తు జరిపిన ఎఫ్ఏఏ సైతం సైబర్ దాడి ఆనవాళ్లు లేవని నిర్ధారించింది. టెలికాం నెట్‌వర్క్‌లోకి డేటా విపరీతంగా పోటెత్తడంతో విమాన రాడార్, కమ్యూనికేషన్ వ్యవస్థల్లో సమస్యలు తలెత్తినట్లు తేల్చింది. అర్కాన్సాస్‌లోని నెట్‌వర్క్ కేంద్రంలో ఎల్3 హ్యారిస్ సంస్థ కొత్త రూటర్‌ను ఏర్పాటు చేసే సమయంలో సాంకేతిక లోపం తలెత్తినట్లు గుర్తించారు. దాదాపు ఐదు గంటల పాటు రాకపోకలు స్తంభించినప్పటికీ గాల్లో ఉన్న 3,500 విమానాలు సురక్షితంగా ల్యాండ్ అయ్యాయి. సెనేట్ ఇంటెలిజెన్స్ కమిటీ

ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం!

మొదటిపేజీ తరువాయి - సముచిత స్థానం కల్పిస్తున్నామని తెలిపారు. శాసనసభ స్పీకర్‌గా, మంత్రులుగా దళితులకు రాజకీయంగా సముచిత అవకాశం కల్పించామన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌తో పాటు వివిధ కార్పొరేషన్లలో అనేక అవకాశాలు కల్పించిన విషయాలను ప్రస్తావించారు. పందేళ్ల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఉస్మానియా యూనివర్సిటీ వీసీగా దళితుడికి అవకాశం కల్పించామని, ఉస్మానియాతో పాటు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, రాజీవ్ గాంధీ ఐఐఐటీలలో ఎస్సీ, ఎస్టీలకు వీసీలుగా అవకాశాలు ఇచ్చామని వివరించారు. అర్హత, అవకాశం ఉన్న ప్రతి చోట ఎస్సీ, ఎస్టీలకు స్థానం కల్పించామని గుర్తుచేశారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలోనూ వారినే ప్రాధాన్యతగా తీసుకున్నామని వివరించారు. సీఎంఆర్ఎఫ్, ఆరోగ్యశ్రీ నిధులకు సంబంధించి 50 శాతానికి పైగా ఎస్సీ, ఎస్టీల కోసం ఖర్చు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి గారు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని గుర్తుచేశారు. వర్గీకరణ అమలు చేయడం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుపై ముఖ్యమంత్రి గారిని కమిటీ సభ్యులు అభినందించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు డాక్టర్ మల్లు రవి గారు, తాహీర్ గావ్ గారు, హరీశ్ చంద్ర మీనా గారు, అనిల్ ఫిరోజియా గారు, అరుణ్ కుమార్ గారు, దగ్గుమల్ల ప్రసాద రావు గారితో పాటు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు, పలువురు శాసనసభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

గొడ్డలితో రూ.500 కోట్ల అమెరికా సైనిక విమానాన్ని ధ్వంసం చేసిన వ్యక్తి



మొదటిపేజీ తరువాయి - పనికిరాకుండా నాశనం చేశాడు. అమెరికా ప్రభుత్వం మోపిన అభియోగాల పత్రం ప్రకారం.. నిందితుడు డైతీ ఓ కోరైన్ (48) ఏప్రిల్ 11న ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. నిందితుడు వేకువజామున 4:40 గంటలకు విమానాశ్రయ భద్రతా వలయాన్ని దాటుకుని లోపలికి ప్రవేశించాడు. ట్యాక్సీవేపై నిలిపిన విమానం వెనుక డోర్ లాకింగ్ వ్యవస్థను పగలగొట్టి లోపలికి వెళ్లాడు. సిబ్బంది వినియోగించే వస్త్రాలతో కిటికీలను మూసివేసి, ఎవరూ రాకుండా తలుపులకు బోల్టులు, గమ్ వేసి బిగించాడు. దాదాపు ఐదు గంటల పాటు విమానంలోనే ఉంటూ ఎలక్ట్రికల్ వైర్లు, హైడ్రాలిక్ పైపులు, ఆక్సిజన్ గొట్టాలను గొడ్డలితో తెగ్గొట్టాడు. కాక్‌పిట్‌లోని మీటర్లు, స్క్రీన్లను పూర్తిగా పగులగొట్టాడు. ఉదయం 9:40 గంటల సమయంలో నిందితుడు కాక్‌పిట్ అద్దం గుండా సిబ్బంది కంటపడ్డాడు. రూఫ్ హ్యాచ్ నుంచి బయటకు వచ్చి విమానం పైకప్పుపై గొడ్డలితో దాడి చేస్తుండగా భద్రతా సిబ్బంది గమనించారు. ఇంధన ట్యాంకుల్లో ఇనుప గుండ్లు, అనుమానాస్పద పదార్థాలు పోస్తున్న సమయంలో అతడిని ఐర్లాండ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇది హఠాత్తుగా చేసిన పని కాదని, నెలల తరబడి పక్కా ప్రణాళికతోనే చేశాడని ఎఫ్‌బీఐ తేల్చింది. నిందితుడు సైనిక విమానాల కదలికలను ట్రాక్ చేసే యాప్‌లు, లోహాన్ని కరిగించే రసాయనాల కోసం ముందే ఆరా తీసినట్లు గుర్తించారు. అమెరికా విదేశాంగ విధానాలు, ఇజ్రాయెల్, ఇరాన్ వివాదాలపై నిరసనగా ఈ చర్యకు పాల్పడినట్లు నిందితుడి మద్దతుదారులు చెబుతున్నారు. విమానాన్ని శాశ్వతంగా ఎగరలేని స్థితికి చేర్చడంతో అమెరికాలో అతడిపై ప్రభుత్వ ఆస్తుల విధ్వంసం కింద కేసు నమోదు చేశారు. నేరం రుజువైతే పదేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది.

అమెరికాలో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రుల ఆగ్రహం



మొదటిపేజీ తరువాయి - రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపాయి. దేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థలు, పత్రికా స్వేచ్ఛ, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి అంశాలపై ఆయన చేసిన విమర్శలను అధికార బీజేపీ తీవ్రంగా ఖండించింది. విదేశీ గడ్డపై భారతదేశ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారని కేంద్ర మంత్రులు ఆరోపించారు. అమెరికాలోని కొలంబియా యూనివర్సిటీలో జరిగిన ఓ కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ... బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు భవిష్యత్తు గురించి ఆలోచించలేవని, వారికి అన్నీ తెలుసని భావిస్తారని విమర్శించారు. "వారు శాస్త్రవేత్తలకు సైన్స్, చరిత్రకారులకు చరిత్ర వివరించగలమని అనుకుంటారు" అని ఆయన ఎద్దేవా చేశారు. అలాగే వాషింగ్టన్ డీసీలోని నేషనల్ ప్రెస్ క్లబ్‌లో మాట్లాడుతూ, భారతీయ వ్యవస్థలు, న్యాయవ్యవస్థ, పత్రికలపై తీవ్రమైన దాడి జరుగుతోందని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రులు తీవ్ర స్థాయిలో స్పందించారు. కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ... రాహుల్ గాంధీని ప్రచారకుడిగా అభివర్ణించారు. భారత్‌ను కించపరిచేందుకు నిర్వహించే విదేశీ పర్యటనలకు ఎవరు స్పాన్సర్ చేస్తున్నారు? అని ఆయన ప్రశ్నించారు. ప్రపంచం భారతదేశం వైపు ఆశగా చూస్తున్న తరుణంలో, విదేశాలకు వెళ్లి సొంత దేశాన్ని తక్కువ చేయడం ఏ రకమైన ఎజెండా? అని ఠాకూర్ నిలదీశారు. మరోవైపు విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ మాట్లాడుతూ... దేశంలో జరిగే చర్చలపై తనకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే జాతీయ రాజకీయాలను విదేశీ వేదికలపైకి తీసుకెళ్లడం దేశ ప్రయోజనాలకు మంచిది కాదని స్పష్టం చేశారు. ఈ వరుస పరిణామాలతో కాంగ్రెస్, బీజేపీల మధ్య మాటల యుద్ధం మరింత ముదిరింది.

నిధులు ఇవ్వకుంటే కురుక్షేత్రమే.. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హెచ్చరిక!

మొదటిపేజీ తరువాయి - కాంగ్రెస్‌లో మరోసారి ప్రకంపనలకు తెరలేపారు. నియోజకవర్గాల అభివృద్ధి, నిధుల మంజూరులో ముఖ్యమంత్రి, మంత్రులు తీవ్రమైన పక్షపాతం చూపుతున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. సమస్యలను పరిష్కరించి రావలసిన వాటా నిధులు కేటాయించకపోతే రాబోయే రోజుల్లో సర్కారుతో 'కురుక్షేత్రం' తప్పదని తేల్చిచెప్పారు. మునుగోడులో బుధవారం జరిగిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, పాలన తీరుపై ఘాటు విమర్శలు గుప్పించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ కేవలం సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్ ప్రాంతాలకే నిధులు కుమ్మరించారని రాజ్‌గోపాల్ రెడ్డి ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలోనూ అదే తరహా సంస్కృతి కొనసాగుతుందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తన కొడంగల్‌పై, ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్‌నగర్‌పై, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మధిరపై మాత్రమే ప్రత్యేక దృష్టి పెడుతున్నారని ఆరోపించారు. కొడంగల్ అభివృద్ధి కోసం రూ.10 వేల కోట్లు తీసుకెళ్తున్న ప్రభుత్వం.. ఫ్లోరైడ్ బారినపడి ఏళ్ల తరబడి అల్లాడుతున్న మునుగోడు ప్రజల కోసం చెరువులు, కుంటలను బాగుచేసేందుకు రూ.500 కోట్లు కూడా ఇవ్వకపోవడం దారుణమన్నారు. డిండి ఎత్తిపోతల పథకం పనులు మూడేళ్లుగా పడకేయడంతో నల్గొండ ప్రజల ప్రయోజనాలను బలిపెడుతున్నారని రాజ్‌గోపాల్ పేర్కొన్నారు. చౌటుప్పల్ 100 పడకల ఆసుపత్రి హామీ ఇప్పటికీ అటకెక్కి ఉందని మండిపడ్డారు. పార్టీ అంతర్గత సమావేశాల్లో వినతిపత్రాలు సమర్పిస్తే బుట్టదాఖలు చేస్తున్నారన్నారు. అదే ప్రజల ముందు ప్రశ్నిస్తే క్రమశిక్షణ చర్యల పేరిట నోరు నొక్కేందుకు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొడంగల్‌కు కేటాయించే నిధులపై నిలదీస్తే 'పందబెట్టి తొక్కుతా' అంటూ మాట్లాడటం ఒక ముఖ్యమంత్రికి తగదని హితవు పలికారు. మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజా సమస్యలు పరిష్కారం కావడం లేదని, ప్రజలకు జవాబు చెప్పాల్సిన బాధ్యత సర్కారుపై ఉందని తేల్చిచెప్పారు.

TG/TEL/25/A3731
నిజం
దృష్టి తెలుగు న్యూస్
గురువారం 19-11-2026

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం

కూకట్‌పల్లి నియోజకవర్గానికి 4,092 కొత్త పింఛన్లు మంజూరు.. లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ.. బండి రమేష్

హైదరాబాద్ నవంబర్ 18 నిజం న్యూస్: పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలో 4,092 కొత్త చేయూత పింఛన్లు మంజూరు చేయడం హర్షణీయమని పేర్కొన్నారు. కూకట్‌పల్లి, మూసాపేట, బోయిన్‌పల్లి సర్కిళ్ల పరిధిలో కొత్తగా మంజూరైన పింఛన్లకు సంబంధించి బుధవారం మూసాపేటలోని ఆంజనేయ నగర్ కమ్యూనిటీ హాల్‌లో లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బండి రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కొత్త పింఛన్లతో వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు ఆర్థిక భరోసా లభిస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని



ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సన్నబియ్యం పంపిణీ, ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలతో ప్రజలకు అండగా నిలుస్తున్నామని వివరించారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తెలంగాణకు విదేశీ పెట్టుబడులను ఆకర్షించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో సున్నం చెరువు, నల్ల చెరువుల అభివృద్ధి, విస్తరణ, సుందరీకరణ పనులను కోట్లాది



రూపాయలతో చేపడుతున్నట్లు తెలిపారు. గత మూడేళ్లలో నియోజకవర్గ పరిధిలో సుమారు 20 వేల మందికి కొత్త రేషన్ కార్డులు అందించినట్లు పేర్కొన్నారు. రూ.180 కోట్లతో మూసాపేట వద్ద బ్రిడ్జి నిర్మాణంతో పాటు జేఎన్‌టీయూ వద్ద స్కైవాక్ బ్రిడ్జి నిర్మాణ పనులు చేపడుతున్నామని వెల్లడించారు. ప్రజల అవసరాలను గుర్తించి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంకల్పమని బండి రమేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

నీటిని పొదుపుగా వాడుకుందాం.. "ఎల్ నినో"ను తరిమేద్దాం

బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు చించోడ్ అభిమన్యు రెడ్డి పిలుపు

బీబీనగర్ లో బోర్ వేయించి గ్రామస్తులకు తాగునీటి సౌకర్యం కల్పించిన అభిమన్యు రెడ్డి

కృతజ్ఞతలు తెలిపిన బీబీనగర్ గ్రామ ప్రజలు

నిజం న్యూస్ ప్రతినిధి నవంబర్ 18 రాజాపూర్ : ఎల్ నినో లాంటి విపత్కర పరిస్థితిలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, నీటిని మరింత పొదుపుగా వాడుకోవాలని బీఆర్ఎస్ పార్టీ జడ్చర్ల నియోజకవర్గం యువ నేత చించోడ్ అభిమన్యు రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఈ మేరకు రాజాపూర్ మండల పరిధిలోని బీబీనగర్ గ్రామపంచాయతీలో తన సొంత నిధులతో బోరు వేయించి బోరు మోటర్ ను తన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో, తండాల్లో ప్రతి ఒక్కరు వ్యక్తిగత



స్థాయిలో, ఇంటి వద్ద మరియు వ్యవసాయ క్షేత్రాలలో తీసుకోవాల్సిన నీటి జాగ్రత్తలను వివరించారు. నీటి లీకేజీలను ఎప్పటికప్పుడు అరికట్టాలని, ఇంట్లో కుళాయిలు, పైపులు లేదా వాటర్ ట్యాంకుల నుండి నీరు చుక్కచుక్కగా కారుతుంటే వెంటనే మరమ్మతు చేయించాలన్నారు. చిన్న లీకేజీల వల్ల రోజుకు వందల లీటర్ల నీరు వృథా అవుతుందని గుర్తు చేశారు. బియ్యం, పప్పులు, కూరగాయలు కడిగిన నీటిని సింక్‌లో పారబోయకుండా ఒక బకెట్‌లో సేకరించి, ఇంట్లోని మొక్కలకు పోయడం ఎంత శ్రేయస్కరమని గుర్తు చేశారు. వేసవిలో సరఫరా తగ్గే అవకాశం ఉన్నందున ఇప్పటి నుండే పలు జాగ్రత్తలు తీసుకుంటూ కరువుకాలని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. తమ గ్రామంలో బోరు వేయించి సమృద్ధిగా నీరు పడినందుకు అభిమన్యు రెడ్డికి గ్రామస్తులందరూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ సర్పంచ్ యాదమ్మ, ఉప సర్పంచ్ వినోద్ నాయక్, మాజీ సర్పంచ్ గోవింద్ నాయక్, రాంసింగ్ నాయక్, కిషన్ నాయక్, బాబ్య నాయక్, కృష్ణ నాయక్, బాలు నాయక్, లక్ష్మణ్ నాయక్, శ్రీను నాయక్, శ్రీను నాయక్, దాస్య నాయక్, భాస్కర్ నాయక్,లక్ష్మణ్ నాయక్,కుమార్, పవన్, మహిళలు, నీలమ్మ, తారమ్మ, శారద, రుకమ్మ, శాంతి, చాందీ, ధర్మి, పిక్లి, పార్టీ నాయకులు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చేయూత అంటే కేవలం పింఛన్ కాదు.. పేదలకు భరోసా

పండుగ వాతావరణంలో నూతన పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ.. శేరిలింగంపల్లిలో 3,149 మందికి చేయూత.. ఆల్విన్ కాలనీ సర్కిల్‌లో 1,112 మందికి పత్రాల అందజేత



హైదరాబాద్ నవంబర్ 18 నిజం న్యూస్: అర్హులైన పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ సామాజిక భద్రతకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. చేయూత పింఛన్ అంటే కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాదని, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, కల్లుగీత, చేనేత కార్మికులకు గౌరవప్రదమైన జీవనానికి భరోసా అని పేర్కొన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ గోదాకృష్ణ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆల్విన్ కాలనీ సర్కిల్ డీసీ చాముండేశ్వరి, మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని 1,112 మంది లబ్ధిదారులకు పింఛన్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సామాజిక భద్రతను ప్రతి ఒక్కరి హక్కుగా భావిస్తూ అర్హులకు చేయూత అందిస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4.5 లక్షల మందికి కొత్తగా పింఛన్లు అందించే ప్రక్రియ చేపట్టిందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ఏళ్ల తరబడి పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులకు కూడా విడతలవారీగా న్యాయం చేస్తామని, పింఛన్ల మంజూరు నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మొత్తం 3,149 మందికి కొత్తగా చేయూత పింఛన్లు మంజూరయ్యాయని వెల్లడించారు. ఇందులో శేరిలింగంపల్లి సర్కిల్‌లో 1,080 మంది,



చందానగర్ సర్కిల్‌లో 957 మంది, ఆల్విన్ కాలనీ సర్కిల్‌లో 1,112 మంది లబ్ధిదారులు ఉన్నారని వివరించారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, ఈత కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులతో పాటు పైలేరియా, దయాలసిస్ బాధితులకు పింఛన్లు మంజూరైనట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్యసాయం, పేదలకు సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలు ప్రజలకు ఆర్థికంగా అండగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక భరోసా, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

కార్తీక దీపం.. విల్లాలో పెను ప్రమాదం!

సుచిత్ర సమీపంలోని నేచురల్ విల్లాస్‌లో ఘటన.. భారీగా ఆస్తి నష్టం





హైదరాబాద్ నవంబర్ 18 నిజం న్యూస్: కార్తీక మాసం సందర్భంగా ఇంట్లో వెలిగించిన దీపం నుంచి వ్యాపించిన మంటలు గ్యాస్ సిలిండర్ పేలుడుకు దారితీయడంతో ఓ విల్లాలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఇంట్లోని విలువైన గృహోపకరణాలు పూర్తిగా దగ్ధమై భారీగా ఆస్తి నష్టం సంభవించింది. సుచిత్ర సమీపంలోని స్ప్రింగ్‌ఫీల్డ్ కాలనీలో ఉన్న నేచురల్ విల్లాస్‌లో బుధవారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో విల్లా నంబర్ 404లో ఈ ప్రమాదం జరిగింది. విల్లా యజమాని వేణుగోపాలరావు, ఆయన భార్య జ్యోతి ఇద్దరూ ఉద్యోగులు కావడంతో ఉదయం కార్తీక మాసం సందర్భంగా ఇంట్లో దీపం వెలిగించి విధులకు వెళ్లారు. ఈ క్రమంలో దీపం నుంచి మంటలు వ్యాపించి వంటగదిలోని గ్యాస్ సిలిండర్‌కు అంటుకోవడంతో అది పేలినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. దీంతో మంటలు విల్లా అంతటా వ్యాపించాయి. పొగలు, మంటలను గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక శాఖ, పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్ల సహాయంతో తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో టీవీ, మూడు ఏసీలు, బెడ్లు, వెండి సామగ్రి సహా పలు విలువైన గృహోపకరణాలు పూర్తిగా కాలిపోయాయి. అదృష్టవశాత్తూ ప్రమాద సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. అగ్నిప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు, జరిగిన ఆస్తి నష్టంపై దర్యాప్తు కొనసాగుతోందని, ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలే ప్రభుత్వ ప్రాధాన్యం

కొంపల్లిలో చేయూత పింఛన్ల పంపిణీ.. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి.. పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



హైదరాబాద్ నవంబర్ 18 నిజం న్యూస్: అర్హులైన పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. కొంపల్లిలోని కేవీఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి 6,700 చేయూత పింఛన్లు, రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల పింఛన్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్, డీసీసీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్, ఇన్‌చార్జ్ హనుమంత్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థులకు అండగా ఎండీఆర్ ఫౌండేషన్

మాజీ సర్పంచ్ మాదిరి దేవేందర్ రాజు జన్మదినం సందర్భంగా 40 మంది విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



హైదరాబాద్ నవంబర్ 18 నిజం న్యూస్: విద్యార్థుల చదువుకు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో ఎండీఆర్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు నిర్వహించింది. పటాన్‌చెరు మాజీ సర్పంచ్, ఎండీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాదిరి దేవేందర్ రాజు జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన సేవా స్ఫూర్తితో దివ్యాంగ విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఇటీవల తేజ్ శ్రీ ఫౌండేషన్‌కు చెందిన విద్యార్థులు మాదిరి పృథ్వీరాజ్ కార్యాలయాన్ని సందర్శించి తమ అవసరాలను వివరించారు. విద్యార్థుల విజ్ఞప్తికి స్పందించిన పృథ్వీరాజ్ ఈ విషయాన్ని ఎండీఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మధు దృష్టికి తీసుకెళ్లి అవసరమైన సహాయం అందించాలని కోరారు. దీంతో ఫౌండేషన్ అధ్యక్షులు మధు సభ్యులతో కలిసి మల్కాజిగిరి నియోజకవర్గంలోని ఆనంద్‌బాగ్ పరిధి విమలాదేవి నగర్‌లో ఉన్న తేజ్ శ్రీ ఫౌండేషన్‌ను సందర్శించారు. అక్కడ విద్యనభ్యసిస్తున్న డిగ్రీ, ఎంబీఏ కోర్సులకు చెందిన 40 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా తేజ్ శ్రీ ఫౌండేషన్ సేవలను అభినందించారు. దివ్యాంగులు, దృష్టిలోపం కలిగిన విద్యార్థులు, అనాథలు, ఆర్థికంగా వెనుకబడిన పిల్లలకు విద్యతో పాటు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ వారి అభ్యున్నతికి సంస్థ కృషి చేస్తోందని తెలిపారు. మాదిరి దేవేందర్ రాజు సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ విద్యార్థుల అవసరాలకు స్పందించి, వారి విద్యాభ్యాసానికి తోడ్పాటు అందించడమే ఎండీఆర్ ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు.

గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

నూతన గృహ యజమాని కృష్ణ యాదవ్ కుటుంబానికి శుభాకాంక్షలు.. సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొని ప్రత్యేక పూజలు





హైదరాబాద్ నవంబర్ 18 నిజం న్యూస్: కూకట్‌పల్లి నియోజకవర్గం ఖైతలాపూర్ డివిజన్‌కు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు, మిత్రుడు కృష్ణ యాదవ్ నూతన గృహప్రవేశ వేడుకకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు (గురుస్వామి) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన గృహంలో నిర్వహించిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం కృష్ణ యాదవ్ కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన గృహంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు వెల్లివిరియాలని, కుటుంబ సభ్యులంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఈ గృహప్రవేశ వేడుక భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు.

ఏసీబీ వలలో మహబూబాబాద్ జిల్లా, మోదుగడ్డ తండా సర్పంచ్



నిజం న్యూస్ (తెలంగాణ), నవంబర్ 18,2026: మహబూబాబాద్ జిల్లా, సీరోలు మండలం, మోదుగడ్డ తండా సర్పంచ్ ధరావత్ వీరు 18.11.2026న వరంగల్ ఏసీబీ బృందానికి పట్టుబడ్డారు. ఖమ్మంలోని ఫిర్యాదుదారు కార్యాలయంలో, డిమాండ్ చేసిన లంచం రూ. 13,00,000లో మొదటి విడతగా రూ. 2,00,000 తీసుకుంటుండగా ఆయనను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మొదట రూ. 30,00,000 డిమాండ్ చేసిన నిందితుడు, తర్వాత దానిని రూ. 13,00,000కు తగ్గించాడు. వీ/o. శారద స్టోనెక్స్, వీ/o. ప్రీమియర్ గ్రానైట్స్, వీ/o. రాశి గ్రానైట్స్ క్వారీ కార్యకలాపాలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడటానికి, ఆ గ్రానైట్ వ్యాపారం సజావుగా సాగేందుకు సహకరించడానికి ఈ లంచం అడిగాడు. ట్రాప్ సమయంలో రూ. 2,00,000 లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేసి, జ్యుడీషియల్ రిమాండ్ కోసం వరంగల్‌లోని ఎన్‌పీఈ ఇ ఏసీబీ కేసుల ప్రత్యేక కోర్టులో హాజరుపరుస్తారు. కేసు దర్యాప్తులో ఉంది. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారు వివరాలను గోప్యంగా ఉంచారు.

ఇంటర్ కాలేజియేట్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో నీరూపమకు స్వర్ణ పతకం

తెలంగాణ స్టేట్ మీట్‌తో పాటు ఆల్ ఇండియా యూనివర్సిటీస్ పోటీలకు ఎంపిక



హైదరాబాద్ నవంబర్ 18 నిజం న్యూస్: ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహించిన ఇంటర్ కాలేజియేట్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో కస్తూర్బా ఉమెన్స్ కాలేజీ విద్యార్థిని, సికింద్రాబాద్‌కు చెందిన హిందుస్తాన్ బాక్సింగ్ క్లబ్ సభ్యురాలు విజ్ఞాపు నీరూపమ స్వర్ణ పతకం సాధించి సత్తా చాటారు. అద్భుతమైన ఆటతీరుతో ప్రత్యర్థులను అధిగమించి గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నారు. ఈ విజయంతో నీరూపమ మరో రెండు ప్రతిష్ఠాత్మక పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 14, 15 తేదీల్లో గోల్కొండలో నిర్వహించనున్న తెలంగాణ స్టేట్ మీట్ ఛాంపియన్‌షిప్ (సీనియర్ డీ-గ్రేడ్ టోర్నమెంట్)లో పాల్గొనేందుకు అర్హత సాధించారు. అంతేకాకుండా, 2027 జనవరిలో కేరళలోని కాలికట్ యూనివర్సిటీలో జరగనున్న ఆల్ ఇండియా యూనివర్సిటీస్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో కస్తూర్బా ఉమెన్స్ కాలేజీ తరఫున ప్రాతినిధ్యం వహించే అవకాశం దక్కించుకున్నారు. కోచ్‌లు రాజేష్, అరవింద్, ఆశిష్, సాగర్ మార్గదర్శకత్వంలో శిక్షణ పొందిన నీరూపమ ఈ విజయాన్ని సాధించడం పట్ల హర్షం వ్యక్తమవుతోంది. తన కుమార్తె స్వర్ణ పతకం సాధించడంతో పాటు ప్రతిష్ఠాత్మక యూనివర్సిటీ స్థాయి పోటీలకు ఎంపిక కావడంపై తండ్రి వి. రాజేష్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, కోచ్‌లు, శ్రేయోభిలాషులు నీరూపమను అభినందిస్తూ, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో మరిన్ని పతకాలు సాధించి కళాశాలకు, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

TG/TEL/25/A3731
నిజం దృష్టి తెలుగు న్యూస్

టీజీఎస్ఆర్టీసీ నూతన ఎండీగా అనిల్ కుమార్ బాధ్యతల స్వీకరణ

నూతన ఎండీని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు.. సమస్యల పరిష్కారానికి సానుకూల స్పందన



హైదరాబాద్ నవంబర్ 18 నిజం న్యూస్: **తెలంగాణ** రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) నూతన నిర్వహణ సంచాలకుడిగా భారతీయ పోలీసు సేవ (ఐపీఎస్) అధికారి అనిల్ కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రాజయ్య, ప్రధాన కార్యదర్శి సింగిరెడ్డి బుచ్చిరెడ్డి, అదనపు కార్యదర్శి సత్యన్నాచారి, కోశాధికారి యూసుఫ్‌తో పాటు దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన సత్యం, ఖదీర్, శంకరయ్య నూతన ఎండీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై అనిల్ కుమార్ సానుకూలంగా స్పందిస్తూ, మరోసారి వచ్చి కలవాలని, సమస్యలకు సంబంధించిన పూర్తి వివరాలను సమర్పించాలని సూచించినట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు.

భూగర్భ జలాల పెంపునకు హైడ్రా ప్రత్యేక ప్రణాళికలు

వరదల నియంత్రణకు శాస్త్రీయ కార్యాచరణ.. వివిధ శాఖల శాస్త్రవేత్తలతో కమిషనర్ రంగనాథ్ సమావేశం



హైదరాబాద్, నవంబర్ 18 నిజం న్యూస్: నగరంలో భూగర్భ జలాలను పెంపొందించడంతో పాటు వర్షాకాలంలో వరద ముప్పును తగ్గించేందుకు హైడ్రా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తోంది. ఇందులో భాగంగా బుధవారం హైడ్రా కార్యాలయంలో కమిషనర్ ఏవీ రంగనాథ్ వివిధ ప్రభుత్వ శాఖల శాస్త్రవేత్తలు, అధికారులతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. నగరంలో వర్షపు నీటిని ఒడిసిపట్టడం, భూగర్భ జలాల రీఛార్జ్‌కు అనువైన ప్రాంతాలను గుర్తించడం, చెరువులు, స్టెప్‌వెల్స్ అభివృద్ధి, రీఛార్జ్ పిట్స్ ఏర్పాటు వంటి అంశాలపై సమీక్షించారు. అర్బన్ ఫ్లడ్ రిస్క్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్ ఫేజ్-3లో భాగంగా క్యూర్ ప్రాంతంలో చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. గత 25 ఏళ్ల వర్షపాత వివరాలను విశ్లేషించి వరద ప్రభావిత ప్రాంతాలు, భూగర్భ జలాల పరిస్థితి, నీటి నాణ్యత, రీఛార్జ్‌కు అనువైన ప్రాంతాలను గుర్తించాలని నిర్ణయించారు. అవసరమైన చోట కొత్త వాతావరణ కేంద్రాలు, వర్షపాత కొలత కేంద్రాల ఏర్పాటుపైనా చర్చించారు. ఈ సమావేశంలో జీఎస్ఐ, ఎన్జీఆర్ఐ, తెలంగాణ గ్రౌండ్ వాటర్ శాఖ, భారత వాతావరణ శాఖ, తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ అధికారులు, శాస్త్రవేత్తలతో పాటు హైడ్రా అదనపు డైరెక్టర్ వర్ల పాపయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పీర్జాదిగూడలో అత్యాధుని క హంగులతో 'ధోబీ టైమ్' నూతన షోరూమ్ ప్రారంభం

ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి శ్రీరాములు గౌడ్...

మహిళలకు ప్రోత్సాహం అవసరమని ప్రశంస...





నిజం న్యూస్ ప్రతినిధి, మేడిపల్లి,నవంబర్ 18: ప్రముఖ జాతీయ లాండ్రీ, డ్రై క్లీనింగ్ బ్రాండ్ 'ధోబీ టైమ్' తన నూతన షోరూమ్ ను పీర్జాదిగూడలో నేడు అత్యంత వైభవంగా ప్రారం భించింది. ఈ ప్రారంభోత్సవ వేడుకకు పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి శ్రీరాములుగౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి, రిబ్బన్ కట్ చేసి షోరూమ్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా బండి శ్రీరాములు గౌడ్ మాట్లాడుతూ, నేటి వేగవంతమైన, బిజీ జీవనశైలిలో ప్రజలకు సమయాన్ని ఆదా చేసే ఆధునిక లాండ్రీ సేవ లు ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు. ముఖ్యం గా ఒక మహిళా పారిశ్రామికవేత్తగా ముందుకొచ్చి ఈ షోరూమ్‌ను నిర్వహిస్తున్న స్వాతి ప్రభాకర్ వర్మను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.వ్యాపార రంగం లో మహిళలు రాణించడం నేటి 'స్త్రీ శక్తి'కి నిదర్శన మని,ఇలాంటి మహిళా పారిశ్రామికవేత్తలకు సమాజం అండగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. అనంత రం షోరూమ్ నిర్వాహకురాలు స్వాతి ప్రభాకర్ వర్మ సంస్థ విశేషాలను మీడియాకు వివరించారు.తెలంగా ణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలతో పాటు కోల్‌కతా, పూణే వంటి ప్రధాన నగరాల్లో కలిపి దేశవ్యాప్తంగా 55కు పైగా బ్రాంచ్‌లతో 'ధోబీ టైమ్' విజయవంతంగా సేవలందిస్తోందని తెలిపారు.ఖరీదైన వస్త్రాల నాణ్యత కు ఎలాంటి భంగం వాటిల్లకుండా అత్యాధునిక యంత్రాలను, 100 శాతం ఎకో-ఫ్రెండ్లీ డిటర్జెంట్లను ఉపయోగిస్తున్నట్లు స్పష్టం చేశారు. వినియోగదారుల సౌకర్యార్థం 'ధోబీ టైమ్' మొబైల్ యాప్ లేదా వెబ్‌సైట్ ద్వారా బుక్ చేసుకుంటే, ఇంటి నుంచే వస్త్రాలను తీసుకెళ్లి శుభ్రపరిచి తిరిగి అందించే ఉచిత హోమ్ పికప్,డెలివరీ సదుపాయాన్ని కల్పిస

హరిహర పుత్ర సేవా సమితి ఆధ్వర్యంలో బుద్ధానగర్ లో నిత్య అన్నదానం ప్రారంభం





నిజం న్యూస్ ప్రతినిధి, మేడిపల్లి,నవంబర్ 18: పీర్జాదిగూడ డివిజన్ పరిధిలోని బుద్ధానగర్ కాలనీ, రోడ్ నంబర్ 3, కరెంట్ ఆఫీస్ పక్కన బుధవారం హరిహర పుత్ర సేవా సమితి ఆధ్వర్యంలో నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మొదటి రోజు సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి మరియుభాస్కర్ గురుస్వామి, రమేష్ గురుస్వామి, శంకర్ గురుస్వామి, నరేష్ గురుస్వామి, రాళ్ల ప్రవీణ్ గురుస్వామి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు సమాజంలో భక్తి భావాన్ని, సేవా దృక్పథాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. నిత్య అన్నదాన కార్యక్రమం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నవీన్ రెడ్డి, పిట్టల మల్లేష్,పైళ్ల ప్రభాకర్ రెడ్డి, కుంభం జలెందర్ రెడ్డి, కవిడ కుమార్, పలువురు కన్నె స్వాములు పాల్గొన్నారు.

ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు తెలంగాణ సన్నద్ధం

8వ ఎడిషన్ క్రీడా పోటీల లోగో, మస్కట్ పోస్టర్ ఆవిష్కరణ.. జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి







హైదరాబాద్ నవంబర్ 18 నిజం న్యూస్: జాతీయ స్థాయిలో యువ క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు నిర్వహించే ఖేలో ఇండియా యూత్ గేమ్స్ -- 2026కు తెలంగాణ రాష్ట్రం సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో 8వ ఎడిషన్ ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు సంబంధించిన తెలంగాణ లోగో, మస్కట్ పోస్టర్‌ను బుధవారం రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లో జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ వంటి జాతీయ స్థాయి క్రీడా పోటీలు తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని అన్నారు. ఇలాంటి పోటీలు యువ క్రీడాకారుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు వారి ప్రతిభను జాతీయ స్థాయిలో చాటుకునేందుకు మంచి అవకాశాన్ని కల్పిస్తాయని పేర్కొన్నారు. క్రీడల పట్ల యువత, విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించేందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లా యువజన, క్రీడల అధికారి ఎస్. స్వర్ణలత మాట్లాడుతూ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ -- 2026లో భాగంగా రంగారెడ్డి జిల్లాలోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జిమ్నాస్టిక్స్, ఖో-ఖో పోటీల నిర్వహణకు ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ క్రీడా పోటీలపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు యువత, విద్యార్థులను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్, ఖేలో ఇండియా యూత్ గేమ్స్ -- 2026 సరూర్‌నగర్ స్టేడియం వేదిక ఇన్‌చార్జి కె. అనూష, సూపరింటెండెంట్ సత్యనారాయణమూర్తి, ఎం. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక దృఢత్వం.. మానసిక ఉల్లాసం

జేఎస్పీఎస్ ప్రభుత్వ హోమియో వైద్య కళాశాల 59వ వార్షికోత్సవ వేడుకలు ప్రారంభం..

ఖేలో జేఎస్పీఎస్ క్రీడా పోటీలను ప్రారంభించిన ప్రిన్సిపాల్ డాక్టర్ లింగరాజు





హైదరాబాద్ నవంబర్ 18 నిజం న్యూస్: విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని జేఎస్పీఎస్ ప్రభుత్వ హోమియో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లింగరాజు అన్నారు. ఉప్పల్‌లోని జేఎస్పీఎస్ ప్రభుత్వ హోమియో వైద్య కళాశాల 59వ వార్షికోత్సవ వేడుకల ప్రారంభ సన్నాహక కార్యక్రమాల్లో భాగంగా బుధవారం నిర్వహించిన 'ఖేలో జేఎస్పీఎస్' క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ లింగరాజు మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు ఏడాది పొడవునా చదువులతో బిజీగా ఉంటారని, ఇలాంటి క్రీడా కార్యక్రమాలు వారికి ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగిస్తాయని తెలిపారు. పది రోజుల పాటు నిర్వహించనున్న ఈ క్రీడా పోటీలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ కృష్ణమూర్తి, స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ డాక్టర్ దాసరి పార్థసారథి, కమిటీ సభ్యులు, కళాశాల సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

యాంటీమైక్రోబియల్ ఔషధాల దుర్వినియోగాన్ని అరికట్టాలి

గాంధీ మెడికల్ కాలేజీలో ప్రపంచ యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ అవగాహన వారోత్సవాలు ప్రారంభం.. ర్యాలీ, పోస్టర్ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు



హైదరాబాద్ నవంబర్ 18 నిజం న్యూస్: యాంటీమైక్రోబియల్ మందులను వైద్యుల సూచనల మేరకే వినియోగించాలని, వాటిని విచక్షణారహితంగా వాడటం వల్ల ఔషధ నిరోధకత పెరిగే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు సూచించారు. ప్రపంచ యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఏ ఎం ఆర్) అవగాహన వారోత్సవాలను పురస్కరించుకుని నికింద్రాబాద్‌లోని గాంధీ మెడికల్ కాలేజీ, గాంధీ ఆసుపత్రిలో నవంబర్ 18 నుంచి 24వ తేదీ వరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ వారోత్సవాల్లో భాగంగా బుధవారం నిర్వహించిన అవగాహన ర్యాలీని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిరా, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ నాగమోహన్, డాక్టర్ చంద్రశేఖర్, మైక్రోబయాలజీ విభాగాధిపతి డాక్టర్ తరుణి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సుజాతతో పాటు పలువురు వైద్యులు, విభాగాధిపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాంటీమైక్రోబియల్ మందుల అవసరం, వాటి సరైన వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించారు. వైద్యుల సలహా లేకుండా యాంటీబయాటిక్స్ వాడకూడదని, వైద్యులు సూచించిన విధంగా మాత్రమే మందులు తీసుకోవాలని సూచించారు. మందుల అనవసర వినియోగం వల్ల భవిష్యత్తులో ఇన్ఫెక్షన్లకు చికిత్స చేయడం కష్టతరమయ్యే ప్రమాదం ఉందని వివరించారు. వారోత్సవాల్లో భాగంగా రంగవల్లుల పోటీలు, పోస్టర్ ప్రదర్శనలు, పాత్రధారణ, ఫ్లాష్‌మాబ్, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఎంబీబీఎస్, బీఎస్సీ అలైడ్ హెల్త్ సైన్సెస్, నర్సింగ్, బీఎస్సీ ఎంఎల్‌టీ, డీఎంఎల్‌టీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. యాంటీమైక్రోబియల్ మందుల సముచిత వినియోగాన్ని ప్రోత్సహించడం, ఔషధ నిరోధకతపై ప్రజల్లో అవగాహన పెంచడం, ఈ సమస్యను అరికట్టడంలో ప్రతి ఒక్కరి బాధ్యతను తెలియజేయడమే వారోత్సవాల ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

ఆలయ అభివృద్ధికి రూ.3.60 లక్షల విరాళం

పోతుగల్ బీరప్ప స్వామి, మహంకాళి మాత ఆలయానికి గుర్రాల విష్ణువర్ధన్ రెడ్డి ఆర్థిక సహాయం





ఎం శ్రీనివాస్ షాబాద్ నిజం న్యూస్: ఆధ్యాత్మిక సేవలో భాగంగా షాబాద్ మండలం పోతుగల్ గ్రామంలోని శ్రీ బీరప్ప స్వామి, మహంకాళి మాత ఆలయ అభివృద్ధికి రుద్రారం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి గుర్రాల విష్ణువర్ధన్ రెడ్డి రూ. 3.60 లక్షల విరాళాన్ని అందజేశారు. తన సొంత నిధులతో ఆలయ గజస్తంభం ఏర్పాటు చేయడంతో పాటు బీరప్ప స్వామి, మహంకాళి మాత విగ్రహాల ప్రతిష్ఠాపనకు ఆర్థిక సహకారం అందించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలను గ్రామస్తులు, భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయ అభివృద్ధికి ఆర్థిక సహకారం అందించిన గుర్రాల విష్ణువర్ధన్ రెడ్డికి గ్రామస్తులు, ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు, ఆలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు.

అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన వివేకానంద నగర్

అంగరంగ వైభవంగా అష్టాదశ మహా పడిపూజ.. పెద్ద సంఖ్యలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు, భక్తులు





హైదరాబాద్ నవంబర్ 18 నిజం న్యూస్: కూకట్‌పల్లి నియోజకవర్గంలోని వివేకానంద నగర్ కాలనీలో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం అష్టాదశ మహా పడిపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తనయుడు మాధవరం సందీప్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, స్వామివారి భజనలు నిర్వహించారు. అయ్యప్ప స్వాముల భక్తి గీతాలు, శరణుఘోషతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కుటుంబ సభ్యులతో పాటు ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, నవీన్ కుమార్, మాజీ కార్పొరేటర్లు మాధవరం రంగారావు, జూపల్లి సత్యనారాయణ, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ కుటుంబ సభ్యులు హాజరయ్యారు. అలాగే కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, అయ్యప్ప స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. భక్తుల రాకతో ఆలయ పరిసరాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

చిన్నారుల భవిష్యత్తుకు విద్యే పునాది

బేతల్ గాస్పల్ చర్చిలో బాలల దినోత్సవ వేడుకలు.. విద్యార్థులకు బహుమతులు

అందజేసిన మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్





హైదరాబాద్ నవంబర్ 18 నిజం న్యూస్: విద్యతోనే చిన్నారులకు ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ బేతల్ గాస్పల్ చర్చిలో బ్రదర్, పాస్టర్ గోపి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులకు తన చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాస్టర్ గోపి గత కొంతకాలంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా పేద విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్లు నిర్వహించడంతో పాటు వారికి భోజన సదుపాయం కల్పించడం గొప్ప విషయమని కొనియాడారు. నిరుపేద పిల్లలకు ఉచిత విద్య అందిస్తూ వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న పాస్టర్ గోపికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, సమాన అవకాశాలు కల్పించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత ప్రోత్సాహకరంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, ఖలీమ్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

3,350 కుటుంబాలకు పింఛన్ భరోసా

పటాన్‌చెరులో నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ.. లబ్ధిదారులకు

అందజేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి, కాట శ్రీనివాస్ గౌడ్, నీలం మధు



హైదరాబాద్ నవంబర్ 18 నిజం న్యూస్: పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, ఇతర అర్హులకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం చేయూత పింఛన్లను మంజూరు చేస్తోందని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలో కొత్తగా 3,350 మందికి చేయూత పింఛన్లు మంజూరు కావడం ద్వారా ఆయా కుటుంబాలకు ఆర్థికంగా అండ లభించనుంది. బుధవారం గుమ్మడిదల టోల్‌గేట్ సమీపంలోని జీఎస్ఎన్ గార్డెన్స్‌లో నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి వివేక్ వెంకటస్వామి, పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్ గౌడ్, మెదక్ పార్లమెంట్ ఇన్‌చార్జి నీలం మధుతో కలిసి లబ్ధిదారులకు పింఛన్ల మంజూరు పత్రాలను అందజేశారు. కొత్తగా పింఛన్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. నెలవారీ పింఛన్ ద్వారా తమ కుటుంబాలకు ఆర్థికంగా కొంత వెసులుబాటు కలుగుతుందని పేర్కొంటూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సెస్ నిధులను పక్కదారి పట్టిస్తే సహించేది లేదు

కార్మికుల సంక్షేమానికే నిధులను వినియోగించాలి గొరిగే సోములు



ఉమ్మడి నల్లగొండ జిల్లా నిజం న్యూస్ నవంబర్ 18: రామన్నపేట భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం కార్మికుల నుంచి వసూలు చేస్తున్న సెస్ నిధులను ప్రభుత్వం ఇతర సంక్షేమ పథకాలకు మళ్లించాలని చూస్తోందని, అలా కాకుండా ఆ నిధులను భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికే వినియోగించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గొరిగే సోములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రామన్నపేటలో నిర్వహించిన భవన నిర్మాణ కార్మికుల మండల కమిటీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం వినియోగించాల్సిన సెస్ నిధులను ఇతర సంక్షేమ పథకాలకు ఖర్చు చేస్తూ భవన నిర్మాణ కార్మికులకు అన్యాయం చేయాలని చూస్తోందని విమర్శించారు.ఇందులో భాగంగానే భీమా కార్యకలాపాలను ట్రయల్ బ్లేజర్ ఆర్గనైజేషన్ అనే ప్రైవేట్ సంస్థకు అప్పగించారని, ఇందిరమ్మ కుటుంబ భీమా పథకానికి భవన నిర్మాణ కార్మికుల సెస్ నిధులను మళ్లించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. కార్మికుల కష్టార్జితంతో సమకూరిన నిధులను వారి సంక్షేమం, భద్రత, భవిష్యత్తు అవసరాల కోసం మాత్రమే ఖర్చు చేయాలని స్పష్టం చేశారు.ప్రభుత్వం వెంటనే భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును బలోపేతం చేయాలని, కార్మికులకు అందాల్సిన,సంక్షేమ పథకాలు, ప్రమాద బీమా, విద్య, వైద్యం తదితర ప్రయోజనాలను సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.సెస్ నిధులను ఇతర పథకాలకు మళ్లించే ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకోవాలని, లేనిపక్షంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.కార్మికుల సంక్షేమం కోసం సేకరించిన ప్రతి రూపాయి కార్మికులకే ఖర్చు చేయాలి. నిధుల మళ్లింపును భవన నిర్మాణ కార్మిక సంఘం సహించదు.ఈ కార్యక్రమంలో సిఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం, అప్పం సురేందర్,మండల అధ్యక్ష,కార్యదర్శులు వంగాల మారయ్య, బుడ్డ ప్రసాద్, తరిగొప్పుల వెంకట్ రెడ్డి, గొరిగే మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

Ho no:LIG-32,, Ph No:- 9247842354, 9059207979,near water tank, Bharat Nagar colony, moos-apet, Hyderabad, pin code 500018.